# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,
తేది : 17 డిసెంబర్, 2021.

**కన్వీనర్,**
అమరావతి పరిరక్షణ కమీటీ,
అమరావతి.

**ప్రచురణార్థం/ ప్రసారార్థం : తిరుపతిలో జరుగుతున్న అమరావతి బహిరంగ సిపిఐ(యం) రాష్ట్రకార్యదర్శి అమరావతి జెఎసి కన్వీనర్ ఎ.శివారెడ్డి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం విడుదల చేస్తున్నాం. - జె.ప్రభాకర్, ఆఫీసు కార్యదర్శి**

**ప్రియమైన మిత్రులు ఎ.శివారెడ్డి గారికి,**

ఈ రోజు తిరుపతిలో జరగనున్న సభకు మా పార్టీని ఆహ్వానించినందుకు ధన్యవాదాలు. అయితే అమరావతిలో రాజధాని నిర్మాణానికి, రాష్ట్రాభివృద్ధికి ఆటంకంగా ఉన్న బిజెపితో వేదిక పంచుకోవడానికి మేము సిద్ధంగాలేము. అందువల్ల ఈ సభకు రాలేకపోతున్నందుకు విచారిస్తున్నాము.

రాజధానిని ముక్కలు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం నష్టదాయకం. అమరావతి రైతు కూలీలకు, ప్రజలకు ఇచ్చిన చట్టబద్ధమైన హామీలను నీరుగార్చింది. పరిపాలన, శాసన రాజధాని అమరావతిలోనే కొనసాగాలని సిపిఐ(యం) నిశ్చితాభిప్రాయం. రైతు ఉద్యమానికి గతంలో మద్దతు తెలిపాం. భవిష్యత్తులోనూ మా మద్దతు కొనసాగుతుంది.

కేంద్ర ప్రభుత్వం రాజధాని నిర్ణయానికి మాకు సంబంధం లేదని కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. పలుసార్లు పార్లమెంటులో అమరావతిని గుర్తించడానికి నిరాకరించింది. అమరావతి అభివృద్ధికి నిధులు కేటాయించలేదు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, పలు విషయాలలో బిజెపి దగా చేసింది. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని అమరావతి ఉద్యమ సభలకు, కార్యక్రమాలకు బిజెపిని పిలవాలనే జెఎసి వైఖరి దురదృష్టకరం. మీ ఆహ్వానం అందగానే మేము తిరుపతి సభకు హాజరు కావాలని నిర్ణయించుకున్నాము. కానీ మీరు బిజెపి నేతలను తిరుపతి సభకు ఆహ్వానించడంతో మేము విరమించుకోవాల్సి వచ్చింది. బిజెపితో కలిసి వేదిక పంచుకోలేమని తెలియజేస్తున్నాం.

ధన్యవాదములతో...

**(వి.శ్రీనివాసరావు)**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి